# తాటికింద పాలు

‘మెయిన్‌రోడ్డు ఆకాశం పందిరికింద పెళ్ళిమంటపంలా వుంది’ — అనుకున్నాడు సుబ్బారావు ప్రకృతి అందాల్ని కళ్ళతోనూ, సిగరెట్ పొగని నోటితోనూ ఆస్వాదిస్తూ.

అతనా వూరికి వుద్యోగరీత్యా బదిలీ అయి వచ్చి రెండు రోజు లయింది. హోటల్‌లో దిగి, రూంకోసం అష్టకష్టాలు పడి గాలించగా, ఇరవయి రూపాయిల కెలాగో ఓ చిన్న గది దొరికింది ‘ఆఫీసు గంటలుపోను మిగతా టైమంతా బస వెదుక్కునేసరికే సరిపోయింది, ఈ రెండ్రోజులూను’ ఓ సినిమా లేదు, తిరగడం లేదు, ఏం లేదని విసుక్కుంటూంటే చప్పున సుబ్బారావుకి తనతో తమ వూళ్ళో చదుకున్న రాజారామ్ ఈ వూళ్ళోనే వుద్యోగం చేస్తున్నట్టు జ్ఞాపకం వచ్చింది.

రాజారామ్ పోలీస్ ఇన్‌స్పెక్టర్‌గా పని చేస్తున్నాడు. అతను గత నెలలో పెళ్ళి చేసుకొంటున్నట్టు రాస్తూ, ‘పెళ్ళికి ఏదో కారణం చెప్పి రావడం ఎగెయ్యకుండా తప్పక రావల్సిందే’ని ఆజ్ఞాపిస్తూ రాశాడు! అదేమో! తను ఎంత ప్రయత్నించినా శలవుదొరకడం కష్టమయి, వెళ్ళలేక పోయాడు. ఆఫీసర్ని తిట్టుకున్నాడు ఇంక చేసేదిలేక. ఎలా వుంటుంది రాజారామ్ భార్య? చాలా అందంగా, స్టయిల్‌గా, ఎట్రాక్టివ్‌గా వుంటుందా? లేక సాధారణంగా, సంసారపక్షంగా వుంటుందా?.. ఏమో! రాజారామ్‌ది గొప్ప రసిక హృదయం. నిజానికి తమ ఇద్దరిదీ ఒకటే మనస్తత్వం. దేవుడు మనిషికి ఇచ్చే అపురూపమైన వరాల్లో అందం అతి ముఖ్యమైనది. అంత అపురూపమైన వరాన్ని హస్తగతం చేసుకోలేని మనిషిజన్మ వృధా! వృధా’

సుబ్బారావు ఆలోచనల్ని అంతం చేస్తూ చేతివ్రేళ్ళమధ్య సిగరెట్ చివరంటా కాలి, వేళ్ళని ముద్దెట్టుకుంది. గభాల్న అది పారేశాడు. క్రొత్త స్కూటరు మీద కొత్త దంపతులు కాబోలు—అతుక్కుపోయి కూచుని ఝామ్మని వెళ్ళిపోతున్నారు. ఒకమ్మాయి మినీస్కర్ట్, బుష్‌కోటు వేసుకుని వెళుతోంటే—బహిర్గతమౌతోన్న ఆమె యవ్వనపొంగుల్ని అక్కడ బీట్లుకొట్టే కుర్రాళ్ళు కళ్ళతో అవపోశన పట్టేస్తున్నారు. సుబ్బారావు కళ్ళూ ఆమె కనుమరుగయ్యేదాకా వెంటాడుతోనే వున్నాయి.

సడెన్‌గా ఓ పోలీస్‌వేన్ వచ్చి సుబ్బారావు ముందు ఆగింది, సుబ్బారావు త్రుళ్ళిపడి రెండడుగులు వెనక్కివేశాడు. వేన్ తలుపుతీసుకుని రాజారామ్ “హల్లో సుబ్బారావ్! ఎప్పుడు వచ్చేవ్? ఎక్కడ దిగావు? ఆ? ” అంటూ ప్రశ్నల్తో వుక్కిరిబిక్కిరి చేసేశాడు.

సుబ్బారావు రాజారామ్ ప్రశ్నలకి జవాబులు చెప్పి, వేన్‌లో ఆడవాళ్ళవంక

---

శివల జగన్నాధరావు

వింతగా చూస్తూ "ఏమిటి? వాళ్ళంతా అంటూ సందేహంలో ఆగిపోగా—

"రెయిడింగ్ జరిపాం వాళ్ళు పట్టుబడ్డారు" జవాబిచ్చాడు రాజారామ్.

సుబ్బారావు వాళ్ళని చూస్తూ జాలిపడబోయాడు. జాలి కలగలేదెందుకో ఏదో క్యూరియాసిటీ కల్గుతోంది! వాళ్ళల్లో కొందరు సామాన్యంగా వున్నారు కొందరు అందంగా వున్నారు. మొత్తంమీద అందర్లో అలంకరణలతో ఏర్పడే ఆకర్షణ వ్యక్తమౌతోంది. వారి ముఖాలలో ఏ భావమూ వ్యక్తమవడం లేదు.

అతనికి స్నేహితుణ్ణి చూస్తే హుషారు పుట్టుకు వచ్చింది. రాజారామ్‌కీ అలాగే వున్నట్టుంది. "ఇక్కడున్నావేం? బస్ కోసమా?" అడిగాడు.

"వుఁహు! ఇప్పుడే కొత్త తీరుబడి చిక్కితే ఇలా వీధిలోకి వచ్చినించున్నారా! ఇదిగో ఈ వీధిలోనేవున్నాను. రాపోదాం!"

"ఇప్పుడా?! చూసేవుగద నా డ్యూటీ.. నువ్వేరా రేపు మా ఇంటికి."

సుబ్బారావు హుషారుగా ఈలేసి "వాళ్ళల్లో ఆ అమ్మాయి చూడు, మాంఛి పదునుమీదుందిగదూ?" అన్నాడు.

రాజారామ్ నవ్వి, ముందుకు వొంగి, నెమ్మదిగా అన్నాడు. "సరే అయితే నీ సంగతి కానియ్యి గురూ' మనసంగతి చూసుకున్నాకే తర్వాత జరిగేది"

సుబ్బారావు వులిక్కిపడ్డాడు. తర్వాత నవ్వి "అయితే గ్రంధసాంగుడివేనే!" అన్నాడు.

"నువ్వు కానట్టు! "

"ఇలాంటి పన్లు చెయ్యలేదు నేను."

"అవకాశం వస్తే ఇస్తే. చేయకపోవు."

సుబ్బారావు నవ్వేశాడు. లోపలేదో కదుల్తోంది వుధృతంగా. ఒక్కసారి రాజారామ్ ప్రోత్సాహం ఇస్తుంటే యేం? రాజారామ్ కొంటెగా నవ్వుతున్నాడు. సుబ్బారావు చుట్టూ చూశాడు. ఆ పరిసరాల్లో వున్నవాళ్ళంతా పని కట్టుకుని తన కేసి చూసి నవ్వుతూన్నట్టనిపించింది.

సిగ్గావరించగా తల వొంచుకున్నాడు. రాజారామ్ భుజమ్మీద చెయ్యివేశాడు. "మజావెయ్యి గురూ! వొంటిగాడివసలే' వాళ్ళు తేలికవుతుంది "

"రాజారామ్' దయచేసి టాపిక్ మార్చు"

"ఏమిటి? అభిప్రాయాన్ని మార్చేసుకున్నావా?"

తలాడించాడు నవ్వేసి.


రాజారామ్ వేన్ ఎక్కి వెళ్ళిపోయాడు. 'రాజారామ్ ఎప్పుడూ దేవాంతకుడే' అనుకున్నాడు సుబ్బారావు వెడుతోన్న వేన్ వంక చూస్తూ.

* * *

త్రుళ్ళిపడి పక్కకి గంతేశాడు సుబ్బారావు. తనని రాచుకున్నంత దగ్గరగా ఆ కారు రాగానే' "హల్లో సుబ్రావ్!"

ఆశ్చర్యంగా తలెత్తాడు కారు కాదది. వేన్! రాజారామ్ పోలీస్‌వేన్.

అప్రయత్నంగానే వేన్‌లో మిగతా మనుషుల్ని చూశాడు. అయిదుగురు అమ్మాయిలున్నారు. అంతా ఒకటి రెండు సంవత్సరాలు తేడాగా పాతిక సంవత్సరాలలోపు వయసువాళ్ళే సుబ్బారావు కళ్ళు రాజారామ్ ప్రక్కనే కూచున్న



జగపతి ఫిలింస్ పతాకం క్రింద కృష్ణప్రసాద్ తెలుగు ప్రేక్షకుల కందిస్తున్న రంగుల పౌరాణికం 'దశావతారములు'లో యస్. వరలక్ష్మి.

యువతిమీంచి చెదరలేక పోతున్నాయి. కళ్ళు మరల్చుకోలేని సౌందర్యం! మోహంతో మత్తెక్కించి, మతి భ్రమింపజేసే చక్కదనం.

సుబ్బారావు రాజారామ్ అదృష్టానికి అసూయపడ్డాడు. విస్తుపోయాడుకూడా. నేరుగా తన ప్రక్కనే కూచోబెట్టుకుని.... ఎంత ధైర్యం రాజారామ్‌కి!? ఇతని చర్యల్ని చూసి వూరుకుంటారా వాళ్ళ డిపార్టుమెంట్ వాళ్ళు? ఏక్షన్ తీసుకోరా?

ఎంత రసికుడైనా, సాహసి అయినా మరీ ఇంత తెగింపా?!

ఆ యువతిని చూస్తోంటే మాత్రం మనసు వుండబట్టడంలేదు. జ్వాల రగుల్తోంది లోపల.

నిన్న రాజారామ్ తనకెలాగూ 'అభయం' ఇవ్వనే ఇచ్చేడుగద. ఒక్కసారి....ఆ సౌందర్యాన్ని తన స్వంతం చేసుకోవాలి. కావాలి! కావాలి! గుండె.... నరాలు .... నెత్తురు ఘోషిస్తున్నయ్.... కావాలి!

తనని తేరిపార అదోలా చూస్తోన్న

రాజారామ్ ఎందుకో నిన్నటంత చొరవగా మాట్లాడలేదు.

"నేను వెళతానోయ్. నువ్వు రేపు మా ఇంటికిరా!" అని వెళ్ళిపోయాడు.

సుబ్బారావు ఏదో చెబుదామనుకుని.... అడుగుదా మనుకుని....అవకాశం లేక నోరువెళ్ళబెట్టి వుండిపోయాడు. రాజారామ్ రావడం.... వెళ్ళడం అంతా కొన్ని నిము షాల్లో జరిగిపోయింది. తను ఆ సౌందర్య లహరిలో మునగడంలో ఎంతో సమ యంగా ఫీలయ్యాడు కాని....

మర్నాడు రాజారామ్ ఇచ్చిన అడ్రస్ పట్టుకుని అతనింటికి వెళ్ళాడు సుబ్బారావు. "అమ్మయ్య! ఇప్పటికి నీకు వీలైనందన్న



'నిజం నిద్రపోదు'లో మమత

మాట." అంటూ ఆహ్వానించాడు రాజా రామ్. ఇద్దరూ ముందుగదిలో కూచున్నారు.

లోపలి ద్వారానికున్న కర్టెన్ తీసుకుని "మీ స్నేహితుడ్ని కబుర్లతోనే కడుపు నింపి పంపేసేట్టున్నారు....భోజనానికుండ మని చెప్పండి" అంటూ వచ్చిన స్త్రీని చూసి వులిక్కిపడ్డాడు సుబ్బారావు. నిన్న రాజారామ్ ప్రక్కన వేన్ లో కూచున్న యువతి!

రాజారామ్ తన భార్యని పరిచయం చేస్తూ, నిన్న తను భార్యతో, మరదళ్ళతో సింహాచలం వెళ్ళివస్తున్నానని చెప్పాడు. తన భార్యని అప్పుడే ఎందుకు పరిచయం చేయలేదని అడగబోయి వూరుకున్నాడు సుబ్బారావు. రాజారామ్ ప్రక్కన వున్న ఆమెని తను అదోలా చూడటాన, రాజా రామ్ ఆమెని పరిచయం చేద్దామనుకునీ ఆ విషయం విస్మరించవచ్చు. 'తన చూపు' రాజారామ్‌ని అయోమయస్థితిలో పెట్టేసి వుంటుంది. ప్చ్! తను నీచంగా ప్రవర్తిం చేడు. అయినా రాజారామ్‌కీ, తనకీ వున్న ప్రగాఢస్నేహం,చనువూ, అంతకుముందు రాజారామ్ ప్రవర్తనా తనని ఆ విధంగా ప్రవర్తింపజేసేయి. తాటిక్రిందకి చేరడమే తప్పు. చేరి, అక్కడ పాలుతాగినా కల్లు తాగినట్టే సమాజం భావిస్తుందని అను కోడం ఎందుకు? తను, రాజారామ్ అవి నీతిపరంగా ప్రవర్తించబోయేరు గనుకే తను రాజారామ్ భార్యని 'తప్పుదృష్టి'తో చూసేడు. తాము ఎప్పుడూ స్వచ్ఛంగా, నిర్మలంగా వుండుంటే 'ఆ చెడుభావానికే' తావుండేదికాదు గదా?!....

సుబ్బారావు దీర్ఘంగా నిట్టూర్చాడు. ★